# నాకు ప్రాణహాని ఉంది

- రూ.2.50 కోట్లు సుపారీ తీసుకొని హత్య చేసేందుకు కుట్ర
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేత కొండా ప్రశాంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 : తనకు ప్రాణహాని పొంచి ఉన్నదని, రూ.రెండున్నర కోట్లు సుపారీ తీసుకొని హతమార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని బీజేపీ నేత, దేవరకద్ర నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన కొండా ప్రశాంత్‌రెడ్డి జిల్లా ఎస్పీ జానకికి ఫిర్యాదు చేశాడు. శనివారం ఎస్పీ కార్యాలయంలో కలిసిన ఆయన పాత కక్షలతో తనను హత్యచేసేందుకు కొద్ది రోజులుగా రెక్కీ నిర్వహిస్తున్నారన్న అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా గతంలో దేవరకద్ర సర్పంచ్‌గా కొనసాగిన అరుణాచలాన్ని సుపారీ ఇచ్చి హత్యచేయించారన్న అనుమానంతో తన హత్యకు కుట్రలు చేస్తున్నారని వాపోయాడు. అరుణాచలం కుమారుడు నవీన్ అనే వ్యక్తి ఏపీలోని అనంతపూర్, కర్నూల్, పాలమూరు జిల్లాలోని తిమ్మసానిపల్లికి చెందిన కొందరు ర పాత నేరస్తులతో కలిసి తనను హతమార్చేందుకు యత్నిస్తున్నారని భయపడుతూ చెప్పాడు. ఇందుకు సంబంధించిన ఫోన్ రికార్డింగ్స్ ఎస్పీకి అందజేశారు. ఎంపీ డీకేఅరుణ, పార్టీ జిల్లా అధ్యక్షుడికి దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. తనకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరాడు.

## బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



బాధితురాలిని పరామర్శిస్తున్న ఆల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఏప్రిల్ 19 : చిన్నచింతకుంటకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ముందుగా లాల్‌కోట గ్రామకి చెందిన అబ్దుల్ అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని ఎంఐసీ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల దవాఖానకు వెళ్లి అబ్దుల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలోని నేహాషైన్ దవాఖానలో చికిత్స పొందుతున్న పెద్దవడ్డెమాన్ గ్రామానికి చెందిన మహ్మద్ భార్యను, కురుమూర్తి గ్రామానికి చెందిన సత్యంను, కందూరు గ్రామానికి చెందిన చంద్రమ్మలను ఆయన పరామర్శించారు.

## న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాలి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 : జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి పేదప్రజలకు మేలు జరిగేలా పారాలీగల్ వలంటరీలు కృషి చేయాలని న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి పాపిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర అధ్యక్షతన పారా లీగల్ వలంటరీలకు నెలవారి సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై సూచనలు చేశారు. న్యాయ సేవలను విస్తరించేందుకు పారా లీ గల్ వాలంటరీల కృషి ఎక్కువగా ఉండాలన్నారు. స్థాయిలో అందించేందుకు కృషి చేయాలి పేర్కొన్నారు. అనంతరం వలంటరీలకు గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే


దేవరకద్ర : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 19 : రైతులు సాగు చేసిన ప్రతి చివరి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దగోప్లాపూర్‌లో మహిళ సమఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను ప్రైవేట్ వారికి అమ్మిమోసపోకుండా ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కర్వేన ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఏవో రాజేంద్ర ఆగర్వాల్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద పూర్తి స్థాయి నిఘా

నారాయణపేట, ఏప్రిల్ 19 : రబీ సీజన్‌లో వరి కొనుగోలు కేంద్రాలకు పొరు గు రాష్ట్రాల నుంచి ధాన్యం నివారించేందుకు బా ర్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ లింగయ్య తెలిపారు. జిలాల్‌పూర్, కాన్‌కుర్తి, చేగుంట, కృష్ణ బ్రిడ్జి, సమస్తాపూర్, ఉజ్జెల్లి ప్రాంతాల్లో మొత్తం 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఆయా చెక్‌పోస్టుల వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులు నిఘా ఏర్పాటు చేశామన్నారు.

**కేసులో శిక్షల శాతం పెంచాలి**

కేసుల్లో శిక్షణా శాతం పెంచాలని డీఎస్పీ లింగయ్య సూచించారు. శనివారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పోలీసు అధికారులచే పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.

ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన విచారణ పూర్తి చేసి 60 రోజుల్లో కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులను అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి పరిష్కరించాలని సూచించారు.

**ప్రకటన**

తేది:19-04-2025

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా నా క్లైంట్ అయిన SBI Mettugadda Branch మహబూబ్‌నగర్ తరపున చేయు ప్రకటన ఏమనగా పంతులు బాల లింగయ్య తండ్రి పి.వీరయ్య, నివాసం కురిహిని శెట్టి కాలని, మహబూబ్‌నగర్ గారు క్రింది షెడ్యూల్ దాఖల గల ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెంబర్. 2401/1986 తేది. 23-09-1986 కలదు, కాని తేది. 12-3-2025 నాడు బస్ స్టాండ్ నుండి ఆటోలో ఇంటికి వెళ్లుచుంటే ఈ డాక్యుమెంట్ పడిపోయినది అని PS. I - Town లో ఫిర్యాదు ఇచ్చారు. సదరు పోలీసు వారు దొరకలేదు అని సర్టిఫికెట్ ఇచ్చినారు. పై తెలుపబడిన బ్యాంకు వారు పంతులు బాల లింగయ్య గారికి నిర్మాణము ఋణము ఇచ్చుటకు ప్రాసెసింగ్ లో ఉన్నారు. కావున పై తెలిపిన లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన కింద తెలుపబడిన అడ్వకేట్‌కు తెలుపగలరని మరియు ఎవరైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నయెడల క్రింద తెలుపబడిన చిరునామా యందు ప్రకటన వెలువడిన 7 రోజులలోపు సంబంధిత దస్తావేజుల ద్వారా సంప్రదించగలరు. లేనియెడల ఎలాంటి అభ్యంతరాలు లేనివిగా భావించి సదరు బ్యాంకు వారు రుణము మంజూరు చేయగలరని తెలియజేయడమైనది.

**ఆస్తి షెడ్యూల్:**-Plot No.22 మొత్తం విస్తీర్ణం. 300 చదరపు గజాలు Sy No. 102/12 క్రిష్టియన్ పల్లి,H/O జిల్లా మహబూబ్ నగర్

**హద్దులు:- East :** 30 feet Road, **West:** ఇతరుల ప్లాటు North: 15 feet Road, **South:** ప్లాటు నెం.31.

**డి.సుదర్శన్ గౌడ్** B.Sc., L.LB., అడ్వకేట్, ఇం.నెం. 20-2-41, రాంనగర్, మహబూబ్‌నగర్, సెల్ నెం. 9849105079

### ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవాబ్‌పేట, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల జీహెచ్‌ఎం నాగ్యానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై పాఠశాల విశిష్టతను వివరించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి బడిలో ఉండాల్సిందే..

మక్తల్, ఏప్రిల్ 19 : బడీడు పిల్లలందరూ బడిలో ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు విధిగా చర్యలు చేపట్టాలని మక్తల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం నాగేశ్వరయ్య అన్నారు. శనివారం మ క్తల్ మున్సిపాలిటీలోని జీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని జీహెచ్‌ఎం పరిశీలించారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**BRS T-SHIRTS**

★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.

NT-325302-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# క్షేత్ర స్థాయిలో భూసమస్యల పరిష్కారం

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి


గండీడ్‌లో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహ్మదాబాద్/గండీడ్, ఏప్రిల్ 19 : భూ భారతి ద్వార భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారమవుతాయని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లోని వెనానచేడ్‌లోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో మహ్మదాబాద్ మండలంలో దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో పల్లవి ఫంక్షన్ హాల్‌లో భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొన్ని సమస్యలు కలెక్టర్ల పరిధిలో కూడ పరిష్కారం కాలేదన్నారు. రైతులు కోర్టులకు వెళ్లకుండా తాసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ పరిధిలోనే భూసమస్యలు పరిష్కారించేందుకు భూ భారతి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి భూమికి భూదార్ కార్డు జారీ చేశామన్నారు. ప్రతిఒక్కరూ భూమికి సంబంధించి విషయాలను తప్పకుండా తెలుసుకోవాలని తెలిపారు. వెన్నాచేడ్ గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సుకు వచ్చిన కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక వసతులు కల్పించలేదని సంబంధిత అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు. తనిఖీ వెళ్లిన సందర్భంగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలని అక్కడే మైనింగ్ అధికారులను ఆదేశించారు. వారు వెంటనే జేసీబీ, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్‌కుమార్, తాసీల్దార్లు నాగలక్ష్మి, తిరుపతయ్య, ఎంపీడీవోలు దేవన్న, నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి నరేందర్, ఐకేపీ సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.


నారాయణపేట టౌన్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

### అవగాహన కలిగి ఉండాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 19 : ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం సింగారం చౌరస్తా వద్ద ఉన్న వృతి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం చాలా సులభతరమైనదని, అందరికి అర్థమయ్యేలా 11 మాడ్యూల్స్ ఉన్నాయన్నారు. భూ సమస్యలను బట్టి తాసీల్దార్, ఆర్డీవో, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలో అధికారాలు ఉంటాయన్నారు. ఆధార్ కార్డు మాదిరిగా ప్రతి రైతుకు తన భూమికి సంబంధించి అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును జారీ చేశామన్నారు. ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలంలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతులందరూ ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్‌కుమార్, తాసీల్దార్ అమరేందర్ కృష్ణ, నాయకులు, రైతులు ఉన్నారు.

## పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలి : ఎస్పీ జానకి


పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 : న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం ఆంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్‌ను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఎస్పీ జానకి ఆదేశించారు. శనివారం కోర్టు డ్యూటీ, కోర్టు లైసన్ అధికారులతో సమీక్ష సమావేశం ఎస్పీ నిర్వహించి మాట్లాడారు. కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. కోర్టు విధుల్లో నిర్లక్షం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, డీసీ సీఐ మగ్థమ్ ఆలీ, మహిళ ఎస్సై అరుణ, సుజాత, ఐటి కోర్ టీమ్ ఎస్సై రవి, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్‌భవన నిర్మాణ పనులు పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 19 : నారాయణపేట జిల్లాలోని కొత్తపల్లి, గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను శనివారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలో మూడు ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులకు అవసరామైనా ఇసుకను రెండు రోజుల్లో ఇప్పించాలని తాసీల్దార్ జయరాములును ఆదేశించారు. అనంతరం గుండుమాల్ పీహెచ్‌సీ పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో ఉన్న బండరాల్లను గుత్తేదారు తొలగించడంతో శనివారం భవన నిర్మాణానికి అధికారులు మార్కింగ్ వేశారు.

### కొడుకు కోసం
## కన్నతల్లి ఆరాటం

- దుబాయిలో చిక్కుకుపోయిన కొడుకు ఇండియాకు రప్పించాలని వేడుకోలు
- ఎంపీ అరుణ, ఎమ్మెల్యే యెన్నంకు విజ్ఞప్తి


గోపాల్ (ఫైల్)

హన్వాడ, ఏప్రిల్ 19 : 'పొట్టకూటి కోసం దుబాయి వెళ్లిన తన కొడుకు ఓ వ్యక్తి చేతిలో మోసపోయి అక్కడే ఉండిపోయాడని.. ఉపాధి కరువై బతుకు రోడ్డు పాలైందని.. ఎలాగైనా నా బిడ్డను ఇండియాకు రప్పించండి సారూ'.. అంటూ ఓ కన్నతల్లి ప్రజాప్రతినిధులను వేడుకుంటున్న సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్దదర్పల్లిలో చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.

పెద్దదర్పల్లికి చెందిన గోపాల్ ఉపాధి కోసం 2021లో దుబాయికి వెళ్లి ఓ కంపెనీలో కూలి పనికి కుదిరాడు. కాగా, అదే కంపెనీలో పనిచేస్తున్న మన దేశానికి చెందిన ఓ వ్యక్తితో అతడికి పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే గోపాల్‌కు సంబంధించి గుర్తింపు కార్డుతో సిమ్ కార్డు, లోన్ తీసుకున్న మరో వ్యక్తి మోసం చేశాడు. ఈ విషయం తెలియని గోపాల్ 2024 సెప్టెంబర్‌లో తిరిగి ఇండియాకు వస్తుండగా ఎయిర్‌పోర్టు అధికారులు వివరాలు తెలుసుకొని దుబాయి కరెన్సీ ప్రకారం రూ.9 వేల (రూ.2,09,250)ను అప్పుగా చెల్లించాల్సి ఉన్నట్లు గుర్తించారు. ఈ డబ్బులు చెల్లిస్తేనే ఇక్కడి నుంచి వెళ్లాల్సి ఉంటుందని పాస్‌పోర్ట్‌పై ట్రావెల్ బ్యాన్ కేసు నమోదు చేశారు. డబ్బులు కట్టలేకపోవడంతో అక్కడి అధికారులు గోపాల్‌కు మూడు నెలల జైలుశిక్ష విధించారు. ఇటీవల జైలు నుంచి విడుదలైన గోపాల్ తాను పని చేసిన కంపెనీ వద్దకు వెళ్లి తన పాస్‌పోర్ట్‌పై ఉన్న ట్రావెల్ బ్యాన్ కేసు నుంచి విముక్తి కల్పించాలని వేడుకున్నాడు. కంపెనీ వాళ్లు పట్టించుకోకపోవడంతో ఉపాధి లేక.. ఇండియాకు తిరిగి రాలేక.. ఫుట్‌పాత్‌పై నివసిస్తున్నాడు. దీంతో చేసేది లేక తనను ఎలాగైనా భారత్‌కు రప్పించేలా చూడాలని కన్నీళ్లు పెడుతూ సెల్ఫీ వీడియోను కుటుంబ సభ్యులకు పంపాడు. దీంతో గోపాల్ తల్లి వెంకటమ్మ తన గోడును గ్రామస్తుల ద్వారా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది. తన కుమారుడిని ఎలాగైనా ఇక్కడికి రప్పించాలని వేడుకుంటున్నది. దీంతో వారు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఇండియాకు రప్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

మక్తల్, ఏప్రిల్ 19 : ఈనెల 27న చేపట్టిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు బీఆర్‌ఎస్ నాయకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం రజతోత్సవ బహిరంగ సభ సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్‌లో చేపట్టే రజతోత్సవ బహిరంగ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సారాథ్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ధన్వాడలో..**


రజతోత్సవ బహిరంగ సభ పత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధన్వాడ, ఏప్రిల్ 19 : ఈనెల 27న జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ధన్వాడ మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లాడానికి విస్తృత ఏర్పాటు చేశామని బీఆర్‌ఎస్ నాయకులు గజ్జి శంకర్, ఎద్దుల హన్మంతు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ 27న జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామాల్లో వాల్ పోస్టర్ల, జెండా కట్టల ముస్తాబు కార్యక్రమాలు చేపట్టడంతోపాటు, వాల్ రైటింగ్ కార్యక్రమాలు ముమ్మరంగా చే పట్టడం జరిగిందన్నా రు. రజతోత్సవ మహాసభకు ధన్వాడ మండలం నుండి భారత రాష్ట్ర సమితి నా యకులను భారీ సంఖ్య లో తీసుకొని వెళ్లడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.


ఇప్పటూర్‌లో వాల్‌పై రాయిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు.

**నవాబ్‌పేటలో..**

నవాబ్‌పేట, ఏప్రిల్ 19 : బీఆర్‌ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ రైటింగ్స్ మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్నాయి. వరంగల్ సభకు సంబంధించి శనివారం నవాబ్‌పేట మండల కేంద్రంతోపాటు ఇప్పటూర్, రుద్రారం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి వాల్‌రైటింగ్స్ రాయించారు. 27 బహిరంగ సభకు భారీగా రావాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో యూత్‌వింగ్ మండలాధ్యక్షులు శ్రీను, సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, నాయకులు నవనీతరావు, స్వామి, గోపాల్, బాబా, శంకర్, శ్రీశైలం ఉన్నారు.

## జడ్చర్ల డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

జడ్చర్లటౌన్, ఏప్రిల్19 : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లోని ఎర్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన యూత్ లీడర్స్ కాంక్లేవ్ ఫర్ బెటర్ ఎర్త్(మెరుగైన భూమాత కోసం లీడర్స్) కార్యక్రమంలో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని అందుకున్నారు. భూమిని కాపాడుకుందాం అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన 500 మంది విద్యార్థులతో 30 స్టాల్స్ ఏర్పాటు చేయగా, వీటిలో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-3 ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదాశివయ్య ఆధ్వర్యంలో తెలంగాణ బొటానికల్ గార్డెన్, అనేక రకాల విత్తనాలు, పాముల సంరక్షణ అనే అంశాలపై స్టాల్‌ను ఏర్పాటు చేశారు. యూత్ లీడర్స్ కాంక్లేవ్ ఫర్ బెటర్ ఎర్త్ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు అక్కడొచ్చిన వారికి స్టాల్ ఏర్పాటునుద్దేశించి క్షుణ్ణంగా వివరించారు. ఇందులో భాగంగా ప్రథమ బహుమతిని దక్కించుకున్న జడ్చర్ల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించటం పట్ల అధ్యాపకులు డాక్టర్ సదాశివయ్య, రాజేశ్వరి, పరిశోధక విద్యార్థులు పరమేష్, సురేశ్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ రవీందర్, సాయి, భరత్, శివ, సాయికుమార్, ఇందు, మేఘన, అనసూయ, సాయిరాం, శివసాయి, నందు, శ్రీకాంత్‌లను కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

### తాజ్ ఫుడ్‌కోర్టుకు జరిమానా

జడ్చర్ల, ఏప్రిల్ 19 : జడ్చర్ల మున్సిపాలిటీలోని తాజ్ ఫుడ్‌కోర్టులో అపరిశుభ్రంగా ఆహారపదార్థాలు ఉన్నందున తాజ్‌ఫుడ్ కోర్టుకు రూ.5వేలు జరిమానా విధించినట్లు జడ్చర్ల మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్ తెలిపారు. తాజ్ ఫుడ్‌కోర్టులో ఉన్న ఆహార పదార్థాలలో చికెన్‌లో బొద్దింకలు, పాచిపోయిన ఆహార పదార్థాలు ఉన్నయనే వార్తలు సోషల్‌మీడియాలో రావడంతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ స్పందించి ఆ ఫుడ్‌కోర్టుకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లు, ఇతర ఫుడ్‌కోర్టులు తదితర ఆహార పదార్థాలు విక్రయించే వారు అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను, నిల్వ ఉంచిన చికెన్, తదితర ఆహారపదార్థాలను ప్రజలకు విక్రయించినట్లైతే ఆ హోటల్స్, ఫుడ్‌కోర్టు ఇతర యజమానులకు భారీగా జరిమానాలు విధించడం జరుగుతుందని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్ హెచ్చరించారు. ఇకపై పట్టణంలో ఎక్కడ కూడా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించరాదని హెచ్చరించారు.

## ప్రైవేట్ దవాఖానలో గర్భిణి మృతి


రేణుక(ఫైల్)

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 19 : ప్రసవం కోసం ప్రైవేట్ దవాఖానకు వచ్చిన ఓ గర్భిణి మృత్యువాతకు గురైన ఘటన శనివారం జడ్చర్లలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబసభ్యుల కథనం ప్రకారం జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలం మల్లేపల్లికి చెందిన రేణుక(21) ఈనెల 18న ప్రసవం కోసం జడ్చర్లలోని మా దవాఖానలో అడ్మిట్ అయ్యింది. దవాఖాన వైద్యులు సదరు గర్భిణీని వైద్యపరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయాల్సి వస్తోందని, శనివారం మధ్యాహ్నంలోగా ఆపరేషన్ చేస్తామని వైద్యులు చెప్పగా, దవాఖానలో అడ్మిట్ అయిన తన భార్య రేణుక పాటు ఆమె తల్లిని అక్కడే ఉంచి ఆపరేషన్ డబ్బుల కోసం భర్త నరేందర్ స్వగ్రామానికి వెళ్లాడు. ఈ క్రమంలో శుక్రవారం అర్థరాత్రి తర్వాత ఆకస్మాత్తుగా రేణుకకు ఫిట్స్ రావడంతో ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందని చెబుతూ వెంటనే ఆమెను దవాఖాన వైద్యురాలు నిలోఫర్ తన సొంత వాహనంలో జిల్లా దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే రేణుక మృతిచెందినట్లు తెలిపినట్లు మృతురాలి కుటుంబసభ్యులు తెలియజేశారు. అర్ధరాత్రి వరకు తమతో ఆరోగ్యంగా మాట్లాడిన రేణుక వైద్యులు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాతే ఆకస్మాత్తుగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించిందని, వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. గర్భిణీ పరిస్థితి విషమకరంగా ఉంటే అంబులెన్స్‌లో మరో దవాఖానకు తీసుకెళ్లాలి కానీ ఇక్కడ వైద్యురాలు తన సొంత కారులో తీసుకెళ్లాడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ దవాఖాన వైద్యులు నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు సొంత వాహనంలో తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా వైద్యాశాఖ డీఎం. మంజుల సంబంధిత ప్రైవేటు దవాఖానకు వెళ్లి విచారణ చేపట్టారు. మృతురాలికి అందించిన వైద్య చికిత్సలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై తన కుమార్తె రేణుక ఫిట్స్ లేదా ఇతరాత్ర కారణాలతో చనిపోయిందని పేర్కొంటూ మృతురాలి తండ్రి పరశురాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ తెలిపారు.

### కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

మక్తల్, ఏప్రిల్ 19 : యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు మక్తల్ మండ లం రుద్రా సముద్రం గోదాం వద్ద కొనుగో లు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకుడు రుద్రసందరం రామలింగం అన్నారు. శనివారం గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరులతో అయన మాట్లాడారు. రుద్రసముద్రం వద్ద రైతుల కోసం పెద్ద పెద్ద గోడౌన్‌లో నిర్మాణం చేపట్టినప్పటికీ, గోదాం వద్ద కొనుగోలు కేంద్రం లేకపోవడంతో నిర్మానుషంగా మారిపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి రుద్రసముద్రం గోదాం వద్ద వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బాలనగర్/రాజాపూర్, ఏప్రిల్ 19 : ఉమ్మడి బాలానగర్ మండలంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించారు. రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్‌లో, బాలానగర్ మండ లం ఉడిత్యాలలో పీఏసీఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్ ప ర్సన్ అశ్వినీరెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రా రంభించారు. కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీధర్‌గౌడ్, నాయకులు శంకర్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, లక్ష్మీనారాయణ, మల్లేశ్ పాల్గొన్నారు.

### జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ధన్వాడ, ఏప్రిల్ 19 : ధన్వాడ మండల కేంద్రానికి చెందిన శివరంజని జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ధన్వాడ మండలంలోని గుంటూరు ఉ న్నత పాఠశాల విద్యార్థిని శివరంజని జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. వి ద్యార్థిని జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎం పికైన సందర్భంగా మాజీ సర్పంచ్ నాగేశ్వ ర్ రెడ్డి, ప్రభాకర్ నారాయణరెడ్డి బాలకృష్ణమ్మలు విద్యార్థినిని శాలువాతో సత్కరించ డం జరిగిందన్నారు. ఈనెల 22న న్యూఢిల్లీలో జరిగా జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థిని జాతీయస్థాయి కుస్తీ పోటీల్లో రాణించి మరిన్ని విజయాలు అందుకోవాలని వారు ఆశీర్వదించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేసిన పీటీ సాయినాథ్ ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డిలను అభినందించారు.

### ఇంట్లో చోరీ

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 19 : పట్టణంలోని ఎర్రగుట్ట డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసముంటున్న వెంకటేశ్ ఇంట్లో చోరీ చోటుచేసుకున్నది. జడ్చర్ల సీఐ కమలాకర్ కథనం ప్రకారం పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసముంటున్న వెంకటేశ్ ఈనెల 18న ఉదయం బంధువుల పెండ్లి కోసం ఇంటికి తాళం వేసి కటుంబసభ్యులతో కలిసి వెళ్లాడు. తీరా రాత్రి ఏడింటికి ఇంటికొచ్చి చూడగా ఇంటి తాళం విరగబడి, ఇంట్లోని బీరువా తలుపులు తెరచుకొని ఉండటాన్ని గుర్తించాడు. ఇంట్లోని బీరువాలో దాచుకున్న నాలుగు తులాల బంగారు అభరణాలు, 17 తులాల వెండి అభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారని పేర్కొంటూ బాధితుడు శనివారం జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

### యువతి అదృశ్యంపై కేసు నమోదు

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 19 : మండల పరిధిలోని గొల్లపల్లి శివారులోని సల్సార్ కంపె నీ క్వాటర్స్‌లో నివాసముంటున్న రుబీ నా(17) యువతి అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీ ఐ కమలాకర్ తెలిపారు. సీఐ కథనం ప్రకా రం.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మిర్జాపూర్‌కు చెం దిన రుబీనా అనే యువతి తన కుటుంబసభ్యులతో కలసి జడ్చర్ల మండల పరిధిలోని గొల్లపల్లి వద్ద నున్న సల్సార్ కంపెనీ క్వాటర్స్‌లో నివాసముంటున్నది. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం కుటుంబసభ్యులకు తెలుపకుండా తన కూతురు రుబీనా ఇంటి నుం చి వెళ్లిన తిరిగిరాలేదని, ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించలేదని పేర్కొంటూ యువతి తల్లి కుంతాదేవి శనివారం జడ్చర్ల పోలీ సుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

## నిరవధిక సమ్మెలో ఒప్పందం


మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ ఒప్పంద అ ధ్యాపకుల జేఏసీ పిలుపు మేరకు పీయూ లో ఒప్పంద అధ్యాపకులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. సమ్మెలో భా గంగా శనివారం యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం ఎదుట మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒ ప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబ ర్ 21 వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా నాన్ టీచింగ్ ఉద్యోగులు మద్దతు తె లుపుతూ తెలంగాణలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులందరినీ క్రమబద్ధీకరించాలన్నారు.